





RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 280 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 28-1-2026 పేజీలు-8 | వెల: రూ. 5.00


## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



హైదరాబాద్,
తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన

-మిగతా 2 లో

## మోగిన మున్సిపల్ నగారా

**వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్**


**నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు**

- ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- 31న నామినేషన్ల పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని

హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది.

-మిగతా 2 లో





## ఇండియా-ఈయూ మధ్య భారీ ట్రేడ్ డీల్

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి అంగీకారం
- ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ
- వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

న్యూఢిల్లీ,
భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. -మిగతా 2 లో




## ఫ్రాన్స్‌లో 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్..!



- సోషల్ మీడియాపై నిబంధనలు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి
- ఫిబ్రవరి చివరికి సెనెట్ ఈ బిల్లును ఆమోదించే అవకాశం
- ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ప్రకటన

న్యూఢిల్లీ,
పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పదిహేనేళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా ఓ చట్టం తీసుకురాబోతోంది. ఈ విషయాన్ని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ప్రకటించారు.పదిహేనేళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను ఉపయోగించడాన్ని నిషేధించే బిల్లుకు ఫ్రాన్స్ దిగువసభలోని శాసనసభ్యులు మద్దతిచ్చారని తెలిపారు. సెనెట్‌లో దీనిపై చర్చలు

-మిగతా 2 లో



## బడ్జెట్ పద్దులకు తుది దశకు

- ఫిబ్రవరి 1న కేంద్ర బ్జడెట్
- నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు
- పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్
- నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి

న్యూఢిల్లీ,
ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్-ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా

-మిగతా 2 లో

## నేటినుంచే మేడారం జాతర

**మొదలైన జాతర సందడి**

- నేటి నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది
- పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం
- ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు
- ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు
- భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం

ములుగు
రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ

-మిగతా 2 లో






## షాకిస్తున్న తాలిబన్ల కొత్త రూల్స్

- నాలుగు వర్గాలుగా ప్రజలు..
- అనాగరికం వైపు ఆఫ్ఘనిస్తాన్..

2 లో



## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

- అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి
- కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్
- మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

2 లో



## యాసిడ్ దాడి నిందితుల ఆస్తులు ఎందుకు వేలం వేయకూడదు..

- రాష్ట్రాలకు సుప్రీం ప్రశ్న
- బాధితులకు పునరావాసం, పరిహారం, చికిత్సవంటి వాటికోసం ఈ ఆస్తిని వాడుకోవచ్చు

న్యూఢిల్లీ,
యాసిడ్ దాడి ఘటనల్లో బాధితులకు సాయం అందించేందుకు అవసరమైతే నిందితుల ఆస్తుల్ని ఎందుకు వేలం వేయకూడదో చెప్పాలని రాష్ట్రాలను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. బాధితులకు పునరావాసం, పరిహారం, చికిత్స వంటి వాటికోసం ఈ ఆస్తిని వాడుకోవచ్చు కదా అని సుప్రీం కోర్టు సూచించింది. యాసిడ్ దాడిలో గాయపడి,

-మిగతా 2 లో

## ఫ్రాన్స్‌లో 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్..!

మొదటి తరువాయి

జరిపి బిల్లుపై నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పిల్లలు గంటలకొద్దీ సమయాన్ని స్క్రీన్‌కు కేటాయించడంవల్ల వారిలో తలెత్తుతున్న ఆరోగ్య, మానసిక సమస్యలను నివారించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మేక్రాన్ వెల్లడించారు. ఫిబ్రవరి చివరికి సెనెట్ ఈ బిల్లును ఆమోదించే అవకాశం ఉందని ఫ్రాన్స్ అధికారులు తెలిపారు. సోషల్ మీడియాపై నిబంధనలు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయన్నారు. పదిహేనేళ్లలోపు పిల్లల ఖాతాలను తొలగించడానికి సామాజిక మాధ్యమాల సంస్థలకు డిసెంబర్ 31 వరకు సమయం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ బిల్లులో పాఠశాలల్లో పిల్లల మొబైల్ ఫోన్ వాడకంపై కూడా నిషేధం ఉంటుందని చెప్పారు. ఈ చట్టం అమల్లోకి వస్తే టీనేజర్లకు సోషల్ మీడియా వాడకంపై దేశవ్యాప్తంగా నిషేధాన్ని ప్రవేశపెట్టిన రెండో దేశంగా ఫ్రాన్స్ నిలుస్తుంది. ఇప్పటికే ఆస్ట్రేలియా ప్రభుత్వం దేశంలోని పదహారేళ్ల కన్నా తక్కువ వయసున్నవారు సోషల్ మీడియా వాడకుండా నిషేధించింది. ఇతర దేశాలు కూడా ఈ నిబంధనలను అమలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి.

# బడ్జెట్ పద్దులకు తుది దశకు


మొదటి తరువాయి

పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# షాకిస్తున్న తాలిబన్ల కొత్త రూల్స్

**-నాలుగు వర్గాలుగా ప్రజలు..**
**-అనాగరికం వైపు ఆఫ్ఘనిస్తాన్..**

**న్యూఢిల్లీ,**



తాలిబన్ల పాలనలో ఆఫ్ఘనిస్తాన్ ఇప్పటికే తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ప్రజలకు తినడానికి తిండి కూడా దొరకని పరిస్థితి. ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతింది. నిరుద్యోగం పెరిగింది. స్త్రీలపై ఆంక్షలు విధించారు. ఆడ పిల్లలకు చదువు దూరంచేశారు. ఇలాంటి ఎన్నో అనాగరిక ఆచారాల్ని తాలిబన్లు అమలు చేస్తున్నారు. ఇవేవీ చాలవన్నట్లు ఇప్పుడు కొత్తగా అక్కడ వర్ణ లేదా వర్గ విబేధాలు కూడా తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.ఆఫ్ఘన్‌కు సంబంధించి వెల్లడైన కొన్ని నివేదికల ప్రకారం.. మన దేశంలో గతంలో ఉన్న చాతుర్వర్ణ వ్యవస్థలాంటిదే తాలిబన్లు ప్రస్తుతం అక్కడ అమలు చేస్తున్నారు. దీని ప్రకారం.. తాలిబన్ పాలకులు.. ప్రజలను నాలుగు వర్ణాలుగా విభజించారు. ఉన్నత శ్రేణిలో ముల్లాలు వంటి మత గురువులు ఉంటారు. వీరికి కోర్టు విచారణలు, శిక్షల నుంచి మినహాయింపు ఉంటుంది. వీరు వేరే వారి ఎముకలు విరిచేసినా, ఇతర నేరాలు చేసినా మినహాయింపు ఉంటుంది. ఒకవేళ వీరు తప్పు చేస్తే శిక్షించడానికి వీల్లేదు. కానీ, వార్నింగ్ ఇవ్వొచ్చు. అలాగే పదేళ్లు దాటిన పిల్లలు ప్రార్థన చేయకపోతే, ఆ పిల్లల్ని కఠినంగా శిక్షించవచ్చు. మధ్యలో రెండో స్థానంలో ఎలైట్ గ్రూప్.. అంటే అష్రఫ్, అరిస్టోక్రాట్స్, మూడోస్థానంలో మిడిల్ క్లాస్ ఉంటారు. ఇక.. అధమస్థాయిలో గులామీలు ఉంటారు. అంటే వీరు అత్యల్ప వర్గం, బానిసల కింద లెక్క. వీరికి అత్యంత కఠిన శిక్షలు అమలు చేస్తారు. ఒకే నేరానికి నాలుగు విభాగాల వారికి వేర్వేరు శిక్షలుంటాయి. ఈ రూల్స్ అన్నింటికి సంబంధించి 'క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ఫర్ కోర్ట్స్' పేరిట ఆదేశాలు జారీ చేశారు. దీనికి తాలిబన్ల సుప్రీం హిబతుల్లా ఆమోదం తెలిపాడు. ఈ ఆదేశాలపై మానవ హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి. ప్రజల్ని ఇలా విభజించడం సరికాదని మండిపడుతున్నాయి.

## యాసిడ్ దాడి నిందితుల ఆస్తులు ఎందుకు వేలం వేయకూడదు..

మొదటి తరువాయి

కోలుకున్న షహీన్ మాలిక్ అనే మహిళ 2009లో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ దీనిపై స్పందించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. యాసిడ్ దాడి బాధితులకు కనీస పరిహారంగా అందిస్తున్న రూ.3 లక్షలు సరిపోవని వ్యాఖ్యానించింది. ఈ పరిహారం పెంచేందుకు అవసరమైతే నిందితుల ఆస్తుల్ని జప్తు చేసి, వేలం ఎందుకు వేయకూడదో చెప్పాలని సూచించింది. యాసిడ్ దాడి ఘటనల్లో నిందితులకు అత్యంత కఠినమైన శిక్షలు వేయడం ద్వారా ఈ తరహా నేరాల్ని నియంత్రించాలని కోర్టు అభిప్రాయపడింది. కోర్టు వ్యాఖ్యల ప్రకారం.. ప్రస్తుతం అందిస్తున్న మూడు లక్షల కనీస పరిహారం బాధితుల చికిత్స కోసం సరిపోదు. కొందరికి జీవిత కాల చికిత్స అవసరం. అలాగే పరిహారం, పునరావాసం వంటికి కూడా ఈ డబ్బులు సరిపోవు. అందుకే పరిహారం పెంచాలని, నిందితుల ఆస్తుల్ని జప్తు చేసి, వేలం వేసే విషయం గురించి ఆలోచించాలని సూచించింది. ప్రతి బాధితురాలి కేసు వాదించేందుకు హైకోర్టులో టాప్ లాయర్?ను నియమించాలని కూడా ఆదేశించింది. తాను యాసిడ్ దాడి కేసులో 16 ఏళ్లుగా పోరాడుతున్నానని, తనకు న్యాయం జరగలేదని, నిందితులంతా కింది కోర్టుల్లోనే విడుదలయ్యారని బాధితురాలు కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఈ పోరాటంలో తాను జీవితంలో ఎంతో విలువైన సమయాన్ని కోల్పోయానని చెప్పింది. దీనిపై స్పందించిన కోర్టు తాజా సూచనలు చేసింది. అలాగే వివిధ రాష్ట్రాల్లో ఉన్న యాసిడ్ దాడి కేసుల వివరాలు, బాధితుల వివరాలు, నిందితులకు పడ్డ శిక్ష వంటి వివరాలు సమర్పించాలని రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది.

# తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

**అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి**
**కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్**
**మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత**

హైదరాబాద్,
తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు.ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు.

# మోగిన మున్సిపల్ నగారా

మొదటి తరువాయి

ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం



నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

మొదటి తరువాయి

వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు,



దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఇండియా-ఈయూ మధ్య భారీ ట్రేడ్ డీల్


మొదటి తరువాయి

ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి.యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷-జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు.ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# నేటినుంచే మేడారం జాతర

మొదటి తరువాయి

ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గద్దెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను



తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గ్దదెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

# సర్పంచ్‌పై అనుచిత వ్యాఖ్యలపై గ్రామస్తుల ఆగ్రహం

**పెద్దపల్లి ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పెద్దపల్లి మండలం పాలితం గ్రామ సర్పంచ్ వేలిచాల రాజయ్య గౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, గ్రామస్తులపై అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటనపై మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్త బసల్లి నరేష్ చేసిన వ్యాఖ్యలతో వివాదం మొదలైందని, అనంతరం నరేష్ భార్య అరుణ సర్పంచ్‌ను నడిరోడ్డుపై దూషించారని గ్రామస్తులు తెలిపారు. దీనిని ప్రశ్నించిన గ్రామస్తులపై కుల దూషణ కేసులు పెడతామని బెదిరించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని వారు మండిపడ్డారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రచార కార్యదర్శి బసెల్లి నారాయణ మాట్లాడుతూ




రాజకీయ కక్షలతో కులాల మధ్య చిచ్చు పెట్టడం సరైన పద్ధతి కాదని, సర్పంచ్‌ను దూషించిన వారు క్షమాపణ చెప్పాల్సింది పోయి కుల రంగు పులమడం రాజ్యాంగాన్ని కించపరచడమేనని అన్నారు. పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జంజర్ల మల్లిక, రెడ్డిమల్ల లక్ష్మి, సటు సౌందర్య, జంజర్ల లక్ష్మి, కొప్పుల సంపత్, కొప్పుల ఆదర్శ్, మామిడిపల్లి రవి, ఈదునూరి శ్రీనివాస్, జంజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# జాతీయ రోడ్ సేఫ్టీ అరైవ్ అలైవ్ అవగాహన సదస్సు

**గంగాధర, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర ఎంపీడీవో కార్యాలయంలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడమేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలి అని సూచించారు. ఇవి ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ చర్యలని వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని,



వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం ప్రతి పౌరుని కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచి, ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో, అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజలు, యువకులు పాల్గొని రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని, ఇతరులకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# రైతుల మోటార్ల దొంగతనాలపై బీజేపీ కిసాన్ మోర్చా ఆగ్రహం

**గంగాధర, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలంలో రైతుల మోటార్ల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. గణతంత్ర దినోత్సవం రోజు రాత్రి లక్ష్మీపూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మోటార్లను ఎత్తుకెళ్లిన ఘటనపై ఆయన మంగళవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత రైతులను పరామర్శించారు. ముదిగంటి కళాధర్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నారెడ్డి మధుకర్ రెడ్డి, మిర్యాల తిరుపతి రెడ్డి, దాసరి యుగంధర్ రెడ్డి వంటి బాధితుల నుండి వివరాలు సేకరించి, అనంతరం రైతులతో కలిసి రామడుగు ఎస్సై కె. రాజుకు ఫిర్యాదు చేశారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఒకే నెలలో 27 మోటార్లు చోరీకి గురికావడం రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు. దొంగలను "చిల్లర దొంగలు"గా భావించి కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే వారి ఆగడాలు పెరుగుతున్నాయని విమర్శించారు. దొంగలతో పాటు, దొంగిలించిన రాగి, అల్యూమినియం కొనుగోలు చేసే స్క్రాప్ వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై హిస్టరీ షీట్లు తెరవాలని డిమాండ్ చేశారు. గత ఏడాది పెద్దకుర్మపల్లెలో నిందితులను పట్టుకున్నప్పటికీ, రైతుల మోటార్లను రికవరీ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ నుండి చొప్పదండి, జగిత్యాల జిల్లాల వరకు అంతర్ జిల్లా దొంగల ముఠాలు సంచరిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ వెంటనే స్పందించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టి రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు

**మహబూబాబాద్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల భద్రత, నేరాల నియంత్రణ కోసం నాలుగు ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ తిరుపతిరావు సూచనలతో టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో ఈ కెమెరాలు అమర్చబడ్డాయి. టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, ప్లాట్‌ఫారమ్‌లపై ఏర్పాటు చేసిన కెమెరాలు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో, నేరస్థులను గుర్తించడంలో



కీలకంగా ఉంటాయి. మహిళలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం" అని తెలిపారు. అలాగే హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల సహకారంతో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకు కమిటీ పెద్దలు, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐలు చ. అరుణ్ కుమార్, టి. ప్రశాంత్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




**అచ్చంపేట, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు వలపట్ల కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గర్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ మురళి, స్థానిక కౌన్సిలర్ అంతటి శివతో కలిసి కాలనీలోని అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, శనగకుంట చెరువు అభివృద్ధి ప్రణాళికలను మున్సిపల్ అధికారులకు సూచించారు. సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ నీటి సరఫరా వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్, జిలకర మునిందర్, మీసాల సుగుణ రావు, అంతటి ప్రశాంత్ కుమార్, అంతటి శివప్రసాద్, అంతటి వెంకటయ్య, అంతటి రాము, ముడి మల్లేష్, చంద్రమోహన్, లాలూ యాదవ్, లక్ష్మణ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం కల్పించాలి


- స్వామి వివేక్ పటేల్

**పెద్దపల్లి ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, అత్యధిక స్థానాలు కేటాయించాలని జాతీయ బీసీ నేషనల్ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరారు. మంగళవారం తెలంగాణ భవన్లో కేటీఆర్‌ను కలిసిన స్వామి, పెద్దపల్లి మున్సిపాలిటీలో బీసీ జనాభా



అధికంగా ఉన్న నేపథ్యంలో బీసీలకు ఎక్కువ స్థానాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లాలో బీసీలు అత్యధికంగా గెలిచిన విషయాన్ని గుర్తుచేశారు. జనరల్ స్థానాల్లో కూడా బీసీలకు అవకాశం కల్పిస్తే బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల్లో ఆధిపత్యం సాధించగలదని ఆయన సూచించారు. దీనికి స్పందించిన కేటీఆర్, రామగుండం కార్పొరేషన్‌తో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలలో బీసీలకు ఎక్కువ స్థానాలు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి పెద్దపల్లి జిల్లాలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన సూచించినట్లు స్వామి వివేక్ పటేల్ ఓ ప్రకటనలో తెలిపారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు జాతీయ స్థాయి గుర్తింపు



**గంగాధర ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. గత సెప్టెంబర్‌లో ఆర్ట్ టీచర్ రామానుజాచారి ఆధ్వర్యంలో జరిగిన రంగోత్సవ్ డ్రాయింగ్, కలరింగ్ పోటీల్లో 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఇద్దరు ట్రోఫీలు, 16 మంది గోల్డ్ మెడల్స్, 8 మంది సిల్వర్ మెడల్స్, 5 మంది బ్రాంజ్ మెడల్స్, ఒక విద్యార్థి ప్రత్యేక బహుమతి సాధించి మొత్తం 35 అవార్డులు అందుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీమతి పడాల భాగ్యలక్ష్మీ రాజన్న, గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి జాగిరపు రజిత శ్రీనివాస్ విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, ఆర్ట్ టీచర్ రామానుజాచారికి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, వార్డ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థులకు మంచినీటి కొరత తీర్చేందుకు పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**మానకొండూరు, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎంజేఆర్ యువ ఫౌండేషన్ అధ్యక్షుడు, బీజేపీ మానకొండూరు నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తన సేవా భావాన్ని చాటుకున్నారు.విద్యార్థులకు మంచినీటి కొరత తీర్చేందుకు, తన తాత ముత్యాల వీరారెడ్డి జ్ఞాపకార్థంగా మైలారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌ను స్థానిక ఎస్సై జి. నరేందర్ రెడ్డి, ఎంఈఓ రామయ్యలు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ, ఎంజేఆర్ ఫౌండేషన్ ద్వారా సమాజానికి సాధ్యమైనంత వరకు సేవ చేస్తానని తెలిపారు. ఆయన ఔదార్యాన్ని సర్పంచ్ గాలి పెల్లి పోచవ్వ, ఉపసర్పంచ్ గుండా భారతి లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ముత్యాల జగన్ రెడ్డి సేవా భావాన్ని కొనియాడారు.

## కరెంట్ సమస్యలను తెలుపుతూ ప్రజా బాట కార్యక్రమం




**కరీంనగర్ రూరల్, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బొమ్మకల్ 6వ డివిజన్ గుంటుపల్లిలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కరెంట్ సమస్యలపై మాజీ ఉప సర్పంచ్ మాచర్ల సత్యనారాయణ ఏఈ ప్రతాప్‌కి విన్నవించారు. దానికి ఏఈ గారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఏఈ ప్రతాప్, లైన్మెన్ ఫరూక్, మాజీ ఉప సర్పంచ్ మాచర్ల సత్యనారాయణ, నాయిని సత్యనారాయణ, సదానందం, మదరవేణి శ్రీనివాస్, పిల్లి రమేష్, చెట్టి శ్రీకాంత్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శైశిర నవరాత్రోత్సవాలు



**కరీంనగర్ రూరల్ , జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాఘమాసంలో భాగంగా నగునూరులోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో నిర్వహించిన శైశిర నవరాత్రోత్సవాలు మంగళవారం చండీహోమంతో ఘనంగా ముగిశాయి. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ ఆధ్వర్యంలో చండీహోమం, మహా పూర్ణాహుతి, అమ్మవారికి విశేష అలంకరణ, హారతి, పూజలు నిర్వహించారు. విశేష అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని ఆనందభరితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, మాజీ కార్పోరేటర్ వంగల శ్రీదేవి తోపాటు అనేక మంది భక్తులు పాల్గొని పూజల్లో భాగమయ్యారు.

# మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**- కలెక్టర్ కే. హైమావతి**




**సిద్ధిపేట, జనవరి (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ మున్సిపాలిటీలలో జరగనున్న 2వ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కే. హైమావతి నోడల్ అధికారులను నియమించారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎలాంటి తప్పులకు తావు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. తరువాత కలెక్టర్ కే. హైమావతి కలెక్టరేట్‌లో జిల్లా నోడల్ అధికారులతో సమావేశమై, ఎన్నికల నిర్వహణలో మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, బ్యాలట్ బాక్సుల రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికలు, మైక్రో ఆబ్జర్వర్లు వంటి కీలక అంశాలకు బాధ్యతలు అప్పగించారు.నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించడం జిల్లా యంత్రాంగం లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీసీఈఓ రమేష్, డిపిఆర్ఓ రవికుమార్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారి, సహకార అధికారి నాగేశ్వరరావు, ఎన్నికల శిక్షణ అధికారులు అయోధ్య రెడ్డి, రామస్వామి, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో వాసవి వనిత ఏంజిల్స్ క్లబ్ సారె సమర్పణ




**కరీంనగర్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ పట్టణంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వాసవి డిస్టిక్ 107ఏ, వాసవి వనిత ఏంజిల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి సారే, పూలు, పండ్లు, ఓడి బియ్యం, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల గాయత్రి, ప్రెసిడెంట్ రావికంటి భాగ్యలక్ష్మి, సెక్రటరీ పల్లెర్ల శ్రీవిద్య, ట్రెజరర్ శ్రీదేవి, పల్లెర్ల రాజ్ కిరణ్‌తో పాటు క్లబ్ సభ్యులు 100 మంది వరకు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రెండేళ్ల పొద్దు పొడిచి ఇద్దరు తల్లుల గద్దెల రాకకు సమయం ఆసన్నమయింది



**మానకొండూర్, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో రెండేళ్లకొకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతర కమిటీ చైర్మన్ విలసాగరం రామచంద్రం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.సమ్మక్క పూజారి బుర్ర రాములు మాట్లాడుతూ, కంకవనం నీడలో తల్లులు కుంకుమబరినీ రూపాల్లో గట్టు దిగి గద్దెలకు చేరే సమయం దగ్గరపడిందని అన్నారు. అడవి బిడ్డలే అయ్యవార్లుగా, మట్టిగద్దెలే బంగారు పీటలుగా, వెదురుకట్టెలే విగ్రహాలుగా, పసుపు కుంకుమలే అమ్మవార్లుగా, పూనకాలే వేదమంత్రాలుగా, బెల్లంబుట్టలే ప్రసాదాలుగా కొలిచే తల్లులు సమ్మక్క సారలమ్మ అని వివరించారు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు ఎక్కడెక్కడి నుండో భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకుంటారని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ నేతల ముఖాముఖి కార్యక్రమం

**మానకొండూర్, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కరీంనగర్ జిల్లాకు రానున్నారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు, నిధుల కోత విధించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ఉపాధి కార్మికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించనున్నారు.ఈ విషయాన్ని టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొననున్నారు.మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి పిలుపునిచ్చారు.

## అకాడమిక్ గైడెన్స్ కమిటీ సభ్యునికి ఘన సన్మానం



**కరీంనగర్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అకాడమిక్ గైడెన్స్ కమిటీ సభ్యునిగా నియమితులైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన చిట్నేని శ్రీకాంత్ రావును జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, విద్యావ్యవస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించి రాష్ట్ర సంఘానికి నివేదించి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విద్యావ్యవస్థలో మార్పులకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు అయిలేని కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్ రెడ్డి, పత్రికా సంపాదక వర్గ సభ్యుడు అబ్దుల్ జమీల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముస్కు తిరుపతిరెడ్డి, మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా సభ్యుడు లక్ష్మీనారాయణ, సంఘ బాధ్యులు కేతిరి జీవన్ రెడ్డి, ముజీబ్, దొమ్మాట కృష్ణారెడ్డి, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు వినతి భవనం ఏర్పాటు చేయాలి

**ఆళ్లగడ్డ జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆళ్లగడ్డ పట్టణంలో కాపుభవనం ఏర్పాటు చేయాలని కోరుతూ తాలూకా బలిజ సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు వినతిపత్రం సమర్పించారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**కరీంనగర్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాత మార్కెట్ రోడ్డులో శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ సంప్రదాయంగా అందించే పట్టు వస్త్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించారు.కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈవో లోక్‌నాథ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్డీవో మహేష్, ఆలయ ఈవోతో పాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకుని ఆనందభరితులయ్యారు.



# నూతన బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ నగరంలోని 9వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంగళవారం ప్రారంభించారు. కోతి బొమ్మ చౌరస్తా నుంచి భారీ ర్యాలీతో తరలివచ్చిన ఆయనకు స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ అభివృద్ధికి ఏమీ చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నగరం అన్ని విధాల అభివృద్ధి చెందిందని, ప్రజల సంక్షేమమే పార్టీ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల పాలనలో తెలంగాణ దశాబ్దాల తరబడి వెనుకబాటుతనాన్ని అనుభవించిందని, మళ్లీ ఆ పార్టీలకు ఓటేస్తే ప్రజలు దరిద్రానికి గురవుతారని హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 9వ డివిజన్ అభ్యర్థులు జంగిలి ఐలెంధర్ యాదవ్‌లతను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగరశాఖ అధ్యక్షుడు చల్ల హరి శంకర్, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. అదే రోజు 21వ డివిజన్ బీజేపీ ఇంచార్జ్ ముదుంబై కార్తీక్ బిఆర్ఎస్‌లో చేరగా, గంగుల కమలాకర్ కండువా కప్పి ఆహ్వానించారు.

# టీఎంఎస్ఆర్‌యూ సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక





**కరీంనగర్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎంఎస్ఆర్‌యూ) కరీంనగర్ శాఖ సర్వ సభ్య సమావేశం భగత్‌నగర్‌లోని సంఘ భవనంలో జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. భాను కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై, ఔషధాలపై జీఎస్టీ తగ్గింపులో యూనియన్ పోరాటం కీలక పాత్ర పోషించిందని, మందులు మరియు వైద్య పరికరాలపై పన్నులు పూర్తిగా తొలగించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఆన్లైన్‌లో మందుల విక్రయం ప్రజలకు ప్రమాదకరమని, నాణ్యతలేని ఔషధాల తయారీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆరోగ్య రంగానికి బడ్జెట్‌లో కనీసం 5% నిధులు కేటాయించాలని, కార్మికుల ఉద్యోగ భద్రతను తగ్గించే కొత్త కార్మిక కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్స్ పాల్గొంటారని ప్రకటించారు. తదనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పూదరి హరీష్, కోశాధికారిగా కాంతాల సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అన్నారం బాలకిషన్, వెగ్గళం కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా కాయితోజు మదన్మోహన చారి, పబ్బా నరేందర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిరుపాల అంజయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి, కోశాధికారి రాజేశం తోపాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## అక్రీడేషన్ పేరుతో జర్నలిస్టుల హక్కులపై ఆంక్షలు డా. మార్షల్ దుర్గం నగేష్



**పెద్దపల్లి,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జర్నలిస్టుల హక్కులను అక్రీడేషన్ పేరుతో కట్టడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఇది పత్రిక స్వేచ్ఛకు ముప్పు అని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా విమర్శించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రీడేషన్ ఉంటేనే జర్నలిస్టా అనే భావనను రుద్దడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రతి జర్నలిస్టుకూ రాసే హక్కు, మాట్లాడే హక్కు రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. జర్నలిస్టు హోదాను ఒక కార్డుతో ముడిపెట్టడం ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించడమేనని, వాహనాలపై ప్రెస్ పదాన్ని నిషేధించడం జర్నలిస్టులను రోడ్లపై అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా జర్నలిస్టులపై కుట్రపూరిత చర్యగా మారి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టే విధంగా ఉందని వ్యాఖ్యానించారు. అక్రీడేషన్ అనేది ప్రభుత్వ సౌకర్యార్థం జారీ చేసే పాలన పత్రం మాత్రమే కానీ జర్నలిస్టుల హోదాకు ప్రమాణం కాదని డా. నగేష్ స్పష్టం చేశారు. 'ప్రెస్' అనేది ఒక వృత్తి అని, అది ప్రభుత్వ అనుమతిపై ఆధారపడేది కాదని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే నిర్ణయాలను ప్రజాస్వామ్య శక్తులు సహించవని హెచ్చరిస్తూ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఈ జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు.

## సర్పంచ్ వెంకటయ్యను అభినందించిన కేవీఎన్ రెడ్డి




**వంగూరు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మల్లెపాకుల వెంకటయ్య నాగర్‌కర్నూల్ జిల్లా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కెవీయన్ రెడ్డి కండువా కప్పి అభినందించారు.

# మహబూబాబాద్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు



**మహబూబాబాద్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల భద్రత, నేరాల నియంత్రణ కోసం నాలుగు ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ తిరుపతిరావు సూచనలతో టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో ఈ కెమెరాలు అమర్చబడ్డాయి. టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, ప్లాట్‌ఫారమ్‌లపై ఏర్పాటు చేసిన కెమెరాలు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో, నేరస్థులను గుర్తించడంలో కీలకంగా ఉంటాయి. మహిళలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం" అని తెలిపారు. అలాగే హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల సహకారంతో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకు కమిటీ పెద్దలు, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐలు చ. అరుణ్ కుమార్, టి. ప్రశాంత్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, తలకొండపల్లి మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కసిరెడ్డి విజేందర్ రెడ్డి మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ, "కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని స్వామి వారి దీవెనలు కోరుకున్నాం" అని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనతో పాటు హాజరైన నాయకులను శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**సీఐ ఏ. నిరంజన్ రెడ్డి**

**కరీంనగర్ రూరల్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గోపాల్పూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని ముడుముక్కల ఆటలో నిమగ్నమైన ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నారు. పారిపోవడానికి ప్రయత్నించిన వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి పేకాట ముక్కలు మరియు రూ.12,900 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం కోర్టుకు పంపించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. జూదానికి అలవాటు పడి తమ కుటుంబ భవిష్యత్తు పాడుచేసుకోవద్దని ప్రజలకు సూచించారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన వెలిచాల రాజేందర్ రావు




**కరీంనగర్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ 31వ డివిజన్ ఖాన్‌పూరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు ప్రారంభించారు. భారీ ర్యాలీతో తరలివచ్చిన ఆయనకు స్థానిక నాయకులు, మైనార్టీ ప్రతినిధులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు మైనార్టీల పట్ల చూపిన ఆత్మీయతను గుర్తుచేసి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్, నాయకులు అబ్దుల్ రెహమాన్, ఖాదీర్ షఖాన్, జాఫర్, హాజీ రజాక్, జియా తో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం మున్సిపాలిటీలో కొత్త వాహనాల వినియోగం



**కరీంనగర్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వేసవి కాలంలో తాగునీటి సరఫరా, చెత్త సేకరణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరిన్ని వాహనాలను వినియోగంలోకి తీసుకొచ్చింది. మంగళవారం కోర్టు చౌరస్తా వద్ద గల వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 35 ట్రాక్టర్లు, 25 ట్రాలీలు, 10 స్వచ్ఛ ఆటోలు, 10 వాటర్ ట్యాంకర్లను ప్రజా సేవలో ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఏఈ బీమ్ వర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ఓ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఐక్యవేదిక మండల కమిటీ ఎన్నిక



**వెల్దండ, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వెల్దండలో మాదిగల ఐక్యవేదిక మండల కమిటీ ఎన్నికలు మంగళవారం జరిగాయి. గొల్లోనిపల్లి దూల సామెల్‌ను అధ్యక్షుడిగా, ముంగలశెట్టి మల్లేష్‌ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి, ప్రచార, మీడియా, సంస్కృతిక కార్యదర్శులతో పాటు మరో 20 మంది సభ్యులను కూడా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నూతన కమిటీకి నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం



**పాలకుర్తి, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామంలో మంగళవారం నుండి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా ప్రారంభమైంది. వడ్రంగులు పాలకర్రతో ప్రత్యేకంగా తయారు చేసిన గదలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోయ పూజారులు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి దేవస్థానంలోని గద్దెలపై ప్రతిష్టించారు. గదలను తీసుకువచ్చే సమయంలో గ్రామస్తులు కొబ్బరికాయలు కొట్టి, మంగళహారతులతో స్వాగతం పలికారు. వనదేవతలను దర్శించుకోవడానికి ఇప్పటికే వేల సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. బుధవారం సారలమ్మ తల్లి గద్దెపైకి వచ్చే కార్యక్రమం కోసం ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ చైర్మన్ గాలిపల్లి నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గాలిపల్లి తిరుపతి, ఈశాల తక్కల్లపల్లి గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాస్, కొత్తపల్లి సర్పంచ్ తోట స్వప్న మహేష్, రామారావుపల్లి సర్పంచ్ అన్నం లక్ష్మీ నారాయణ, ఉపసర్పంచ్ ఒడ్నాల జ్యోతి రాజు, వార్డు సభ్యులు, వైస్ చైర్మన్ తుంగ నర్సయ్య, ములుకాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఎగరవేయనివ్వకుండా అవమానపరిచిన పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

**మానకొండూర్, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివాదం చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, జాతీయ జెండాను తాను ఎగరవేయనివ్వకుండా పంచాయతీ కార్యదర్శి సరిత స్వయంగా జెండా ఎగరేసి ప్రజల ముందు అవమానపరిచిందని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ పేర్కొన్నదాని ప్రకారం, అన్ని గ్రామాల్లో సర్పంచులే జెండా ఎగురవేస్తారని చెప్పినా వినకుండా కార్యదర్శి స్వయంగా జెండా ఎగరేసిందని, అంతేకాకుండా సూర్యాస్తమయం కాకముందే మధ్యాహ్నం సమయంలోనే జెండాను దింపి జాతీయ జెండాను అవమానపరిచిందని ఆరోపించారు. ఈ ఘటనపై బీజేపీ జిల్లా ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి మాట్లాడుతూ, సర్పంచ్‌ను అవమానపరిచిన కార్యదర్శిపై చర్యలు తీసుకోకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, నాయకులు మాందాడి జగ్గారెడ్డి, రాసమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలకు సిద్ధమైన ఇండియా మిషన్ సెకండరీ స్కూల్



**పాలకుర్తి ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభమయ్యే సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు పాలకుర్తి మండలం బసంత్‌నగర్ ఇండియా మిషన్ సెకండరీ స్కూల్లో జరగనున్నాయి. ఎంపిడిఓ శశికళ మంగళవారం పాఠశాలను సందర్శించి హెచ్‌ఎం మహేంద్రన్‌తో కలిసి మైదానాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ, ఫిబ్రవరి 2న అమ్మాయిలకు, 3న అబ్బాయిలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, యోగ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఫారం, ఆధార్ కార్డుతో హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుదర్శన్, పీడీఎస్ సోమశేఖర్, కృష్ణమూర్తి, మాధవి, సంతోష్ పాల్గొన్నారు.

# మోగిన పుర నగారా.. వేడెక్కిన రాజకీయం




**ఆమనగల్లు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో ఆమనగల్లులో రాజకీయం వేడెక్కింది. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్లో మొత్తం 16,984 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోను న్నారు. 15 వార్డుల్లో 8509 మహిళలు, 8475 పురుషులు ఉన్నారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్, బీజేపీ చైర్మన్ పీఠం కోసం పోటీ పడుతున్నాయి. ఈ మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ కు కేటాయించడం జరిగింది.

# సమ్మక్కసారక్క దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరంగల్ జిల్లాలో జరుగుతున్న తెలంగాణ మహా కుంభమేళా సమ్మక్కసారక్క జాతరలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. సమ్మక్కసారక్కలు కోరిన కోరికలు తీర్చే తల్లులుగా వెలుగొందుతున్నారు. ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకుంటున్నారు" అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలకు, షాద్‌నగర్ ప్రజలకు సమ్మక్కసారక్కల దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. జాతర ప్రాంతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

# సుంకిరెడ్డి ఆధ్వర్యంలో కంటి శుక్లాల పేషెంట్ల పునః సమీక్ష



**మాడుగుల, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాడుగుల వాసవి ఫంక్షన్ హాల్‌లో 143 మంది పేషెంట్లకు కంటి శుక్లాల సర్జరీ అనంతరం పునః సమీక్ష కార్యక్రమం జరిగింది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించి, వైద్యుల సూచనలు తెలుసుకున్నారు. గత నెలలో నిర్వహించిన క్యాంప్‌లో 143 మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు జరిగాయని, పేదల కళ్లలో వెలుగులు నింపే ఇలాంటి సేవలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు. చెన్నై వైద్య బృందం పేషెంట్లకు ఆరోగ్యకరమైన డైట్, కంటి సంరక్షణపై సూచనలు ఇచ్చింది. పేషెంట్లు మాట్లాడుతూ, ఉచిత ఆపరేషన్లు, పునః సమీక్ష, కంటి అద్దాలు అందించినందుకు సుంకిరెడ్డి గారికి రుణపడి ఉంటామని, ఆయన ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐక్యత మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, శ్రీపతి, శేఖర్, నాగిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఎలిగేడు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎలిగేడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను మంగళవారం గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచ్ ముంజం నరేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ చైతన్యపరచడంలో ముందుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎలిగేడు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యుడు బ్రహ్మోజు సంజీవ్ కుమార్ (మధు), ప్రభుత్వ పాఠశాల మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ అడ్డగుంట తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, కప్పల సతీష్, పురుషోత్తం, అజయ్, ఓదెలు, గుర్రం అనిల్ గౌడ్, ముంజంపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గువ్వల బాలరాజు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**- మహబూబ్ అలీ**



**అచ్చంపేట, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ బీజేపీ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇటీవల బీజేపీలో చేరిన తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీకృష్ణపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహబూబ్ అలీ మాట్లాడుతూ, గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బాలరాజు చేసిన భూకబ్జాలు, గుప్తనిధుల వ్యాపారం, గుండాయిజం వంటి విషయాలను కాంగ్రెస్ పెద్దలు మాత్రమే వివరించారని, వాటిపై బీజేపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం పద్ధతి కాదని అన్నారు. అచ్చంపేట ప్రజలు వంశీకృష్ణను గౌరవిస్తున్నారని, ఆయన ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు కూడా వంశీకృష్ణతో పనులు తీసుకుంటున్నారని, ఆయన పేదవారిని పార్టీలను చూడకుండా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. గువ్వల బాలరాజు అహంకారమే ఆయన ఓటమికి కారణమవుతుందని, ప్రజలు మళ్లీ ఆయనకు డిపాజిట్ రాకుండా ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.


# మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ల ఏర్పాట్ల పరిశీలన

**- కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లు, చొప్పదండి మున్సిపాలిటీ 14 వార్డులు, జమ్మికుంట మున్సిపాలిటీ 30 వార్డులు, హుజురాబాద్ మున్సిపాలిటీ 30 వార్డులకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి, అభ్యర్థులు వచ్చే మార్గంవెళ్లే మార్గం వేరుగా ఉండేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.

# ఎమ్మెల్యే చింతకుంట సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**పెద్దపల్లి, జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి పట్టణంలోని 1వ వార్డు బందంపల్లిలో బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వీరబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదసి రవీందర్, ప్రసాద్, కడారి తిరుపతి, దామోదరీ శ్రీనివాస్, కొలకాని రవి, నక్క శంకర్, చిట్టవేన మహేష్?తో పాటు మరో 20 మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ బలోపేతానికి చేరికలు ఊపందిస్తున్నాయని పేర్కొన్నారు. తరువాత ఎమ్మెల్యే విజయరమణ రావు పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్లో విద్యుత్ ప్రజాబాటలో భాగంగా ఎస్.ఎస్. 137/100 కేవీఎ ట్రాన్స్‌ఫార్మర్ ను 160 కేవీఎ సామర్థ్యంతో విస్తరించి ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, మాజీ కౌన్సిలర్లు, శాంతినగర్ కాలనీ వాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ఆఫ్ లక్ష్యం

**-లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి**



**కడ్తాల్, జనవరి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కడ్తాల బస్టాండ్ ఆవరణలో కీర్తిశేషులు సుశీలమ్మ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు కే.గోవర్ధన్ రెడ్డితో కలిసి మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆకలితో అలమటిస్తున్న వారికి ఆకలి తీర్చడం నిరుపేదలకు సేవలు అందించడం లయన్స్ క్లబ్ లక్ష్యం అని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురికి అన్న ప్రసాదం అందజేసినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు మరియు లియో క్లబ్ ఆధ్వర్యంలో కడ్తాల మండల పరిధిలోని పాఠశాలల్లో రోడ్లు భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటో సర్టిఫికెట్లను అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు కే.గోవర్ధన్ రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంప శ్రీను, లయన్ సభ్యులు బిచ్య నాయక్, జలకం రమేష్, బూరె రాజేందర్, జహంగీర్ అలీ, శ్యాంసుందర్ గౌడ్, సురేష్, ముత్తికృష్ణ, పిఆర్ఓ పాషా తదితరు పాల్గొన్నారు.

# విజయ డైరీ రైతుల సమస్యలు పరిష్కరించాలి

**-చైర్మన్ అమిత్ రెడ్డి, ఎండి చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రాలు అందజేత**
**-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, విజయ డైరీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ**



**కడ్తాల్, జనవరి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** : కడ్తాల్ మండల కేంద్రంలో విజయ పాల డైరీ రైతులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర విజయ పాల సహకార సంఘం చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, ఎండి చంద్రశేఖర్ రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేసినట్లు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో విజయ పాడి రైతులతో కలిసి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కడ్తాల్ మండల కేంద్రంలో ఎక్కువమంది రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండలాల కంటే కడ్తాల్ మండలంలో అత్యధికంగా 2,70,000 పాల ఉత్పత్తి కడ్తాల్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ కు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కడ్తాల్ మండలం నుంచి పెద్ద మొత్తంలో పాల సరఫరా జరుగుతుందని వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత పాడి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. పాల ధరలు పెంచాలని అదేవిధంగా విజయపాల ఉత్పత్తిలో కొనసాగుతున్న ఎస్ ఎన్ ఎఫ్ డి టెన్షన్ పరిధిని ఎత్తి వేయాలని వారు కోరినట్లు తెలిపారు. ఈ ప్రాంత రైతుల సమస్యలను విన్న చైర్మన్, ఎండి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు రంగయ్య, శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, దశరథం, లాలు నాయక్, రాజ్యా నాయక్, పత్య నాయక్, నర్సింహారెడ్డి, ప్రవీణ్ యాదవ్, బాలా చారి, మల్లేష్, శంకర్, కృష్ణయ్య, హరియానాయక్, వెంకటేష్, పూర్యానాయక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించాలి

**-జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**





**దేవరకొండ జనవరి 27. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నేడు జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత , దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, అతి త్వరలో జరగబోయే దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో 20కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. పేదలు, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువత కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ, దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచి ప్రజల మద్దతు సంపాదించాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంజూరైన స్కూటీలు, వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు దివ్యాంగులకు, వికలాంగులకు, మంత్రి గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**- ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు**



**ఆమనగల్లు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆమనగల్లు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని ఆయన తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా ప్రజా ఉపయోగకర పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ కే దక్కిందని ఆయన గుర్తు చేశారు. అట్టి విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆమనగల్లు మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన దుడ్డు లక్ష్మయ్య బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మానయ్య,ఖాదర్ ఖాద్రీ,అవ్వారి శివ లింగం, కాలే మల్లయ్య, మైసయ్య, శ్రీనివాస్,శ్రీను నాయక్, రమేష్, శేఖర్, కొండల్ రెడ్డి,సాయిలు,రమేష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.


# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి**
**-దశరథ్ నాయక్ ను అభినందించిన రావుల**



**కడ్తాల్, జనవరి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మాధవసేవ మానవ సేవ అంటూ కడ్తాల్ మండల కేంద్రంలో ఎనలేని సేవలు చేస్తు నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న ట్రస్ట్ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని ఎంతోమంది నిరుపేద అమ్మాయిల పెళ్లిళ్లకు రూ.21వేల రూపాయలు ఒక పట్టు చీర. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం మండల కేంద్రంలో ఎవరైనా చనిపోతే 5వేల రూపాయలను యువతను ఉత్సాహము ఇస్తూ క్రీడల పోటీలు మొదటి బహుమతి రెండో బహుమతిగా భారీ నజరాణాలు హెల్త్ క్యాంపులు విద్యార్థినీ విద్యార్థుల పై చదువులకు సహాయ సహకారాలు చేస్తూ అనాధలకు అభాగ్యులకు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేస్తూ ముందుకు వెళ్తున్న ఏకైక ట్రస్ట్ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని ఆయన కొనియాడారు.

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి



**షాద్‌నగర్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు ముమ్మరం చేశారు. మున్సిపల్ కార్యాలయాన్ని షాద్‌నగర్ జోన్ డీసీపీ సిహెచ్ శిరీష సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆయనతో పాటు ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయకుమార్ పాల్గొని కార్యాలయం పరిసరాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. రేపు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల పర్వం కోసం మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను డీసీపీ శిరీష సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్‌తో భద్రత, నిర్వహణ అంశాలపై చర్చించి అవసరమైన వివరాలను సేకరించారు. మీడియాతో మాట్లాడిన కమిషనర్ సునీత రెడ్డి మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులు ఉండగా, 53,403 మంది ఓటర్లు ఉన్నారని, ఎన్నికల నిర్వహణ కోసం పట్టణ పరిధిలో 76 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన స్నేహకు సన్మానం



**జగదేవ్‌పూర్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జగదేవ్‌పూర్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల తల్లిదండ్రులు అక్కేనపల్లి గ్రామానికి చెందిన రాణి రాజు పెద్ద కుమార్తె స్నేహను జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా గ్రామంలోనే సన్మానించి అభినందించారు. స్నేహతో పాటు ఆమె తల్లిదండ్రులను పలకరించిన తల్లిదండ్రులు, "జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించి సిద్దిపేట జిల్లాకు గౌరవం తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సానాది నర్సింగరావు, ఆకారం శ్రీను, యాసరేని శ్రీనివాస్, ఈరు రాజు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ క్యాలెండర్‌ను నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, "భారతదేశంలో తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని కార్మికులు, కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాడింది. సమాన పనికి సమాన వేతనం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎదుర్కొంటూ పోరాటాలు కొనసాగిస్తోంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సహాయ కార్యదర్శి దాంగాంట్ల వెంకట్ స్వామి, నాయకులు కేసుముల్లా శివకృష్ణ, హమాలీ యూనియన్ జిల్లా నాయకుడు గొర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- ఎమ్మెల్యే వంశీకృష్ణ**



**అచ్చంపేట, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మార్కెట్ యార్డులో కొత్త గోదాములు, షెడ్లు, హైమాస్క్ లైట్లు ఏర్పాటు చేయనున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గిట్టుబాటు ధర కల్పించేందుకు అధికారులు, వర్తక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు సహకరించాలని కోరారు. అచ్చంపేటతో పాటు లింగాల, అమ్రాబాద్, బల్మూరు మార్కెట్ యార్డులకు కూడా నిధులు మంజూరయ్యాయని, రైతుల ప్రయోజనమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, డైరెక్టర్లు కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, రైతులు, వర్తక సంఘాల ప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో విద్యుత్ ఏడి సందర్శన



**ఎలిగేడు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎలిగేడు మండలంలోని పెండ్లిపోరు గుట్టలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరను విద్యుత్ ఏడి పసుల రామస్వామి, ఏఈ సంపత్‌కుమార్ రెడ్డి, సబ్ ఇంజనీర్లు ఆజ్మార్ నవీన్, అనిల్ గౌడ్ దర్శించి టెంకాయలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ జాతరలో అన్ని సదుపాయాలు చక్కగా ఉన్నాయని అభినందించారు. కమిటీ సభ్యులు సమ్మక్క గుడి వద్ద త్రీఫేస్ కరెంటు ఉన్నప్పటికీ జాతర మందపానికి టుఫేస్ కరెంటు ఇవ్వాలని కోరగా, ఏడి వెంటనే స్పందించి తప్పకుండా చేపిస్తామని హామీ ఇచ్చారు. జాతర కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తాటికొండ సాగర్, ఉపాధ్యక్షుడు అడ్డగుంట రవి, క్యాషియర్ అమ్ముల కుమార్ యాదవ్, వార్డు సభ్యుడు పల్లె కార్తిక్, మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్, కట్ల ప్రకాష్, ముత్కుల మల్లేశం, బోయిని సతీష్, మీనుగు శంకర్, కోట శ్రీకాంత్, గడ్డం తిరుపతిరెడ్డి, బాసంపల్లి వినోద్, ముంజంపల్లి రాజేశం, తాటికొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల

**-నల్లగొండ పట్టణ బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 కోట్ల వ్యయంతో నిర్మాణం**



**నల్లగొండ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనుల పర్యవేక్షణ బాధ్యతలు పాఠశాల ఉపాధ్యాయుడు ఎండి సలీం కు అప్పగించగా ప్రత్యేక శ్రద్ధతో గత 16 నెలలుగా ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ ఆ భవనాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది వేలాదిమంది జీవితాలు వెలుగు నుంచే విద్యాలయంగా మార్చారు ఇన్నాళ్లు సొంత భవనం లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు సొంత భవన నిర్మాణంతో హర్షం వ్యక్తం చేశారు.

**పాఠశాల చరిత్ర**

నిజాం కాలంలో స్థాపితమైన జిల్లాలోనే అత్యంత పురాతన ప్రభుత్వ పాఠశాల తొలుత లిబషీర్ బాగ్ స్కూల్‌లి గా పేరుగాంచిన విద్యా సంస్థ 1940లో ప్రాథమిక స్థాయి నుంచి హై స్కూల్ వరకు విస్తరించింది 1965 -66 లో 9వ తరగతి 1966-67లో అప్పటి మంత్రి మర్రి చెన్నారెడ్డి చేతుల మీదుగా పదవ తరగతి ప్రారంభమై ఉర్దూ ,తెలుగు మీడియం లో నాణ్యమైన విద్యాబోధతో ఎంతో మందిని ఉన్నత స్థాయికి చేర్చిన పాఠశాల

**.పాఠశాల ప్రత్యేకతలు**

-36 ఏసీ తరగతి గదులు

-ప్రతి తరగతి గదిలో కంప్యూటర్ తో కూడిన డిజిటల్ బోర్డులులి

-అత్యాధునిక ల్యాబ్ సౌకర్యాలు

మినీ ఆడిటోరియం

-విశాల గ్రంథాలయం

**సీసీ కెమెరాల ప్రత్యేక పర్యవేక్షణ**

ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఆటలతో కూడిన విద్య కోసము విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించేలా లిఆట బొమ్మలనులి ఏర్పాటు చేశారు ప్రతి అంతస్తులో తాగునీటి సౌకర్యం, వాష్ రూమ్ లు,1.50 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకు, 18 మంది విద్యార్థులు ప్రయాణించే సామర్థ్యం కలిగిన లిఫ్ట్, టెన్నిస్ కోర్టు ,విశాల ఆటస్థలం, స్విమ్మింగ్ పూల్, ప్రత్యేక కంప్యూటర్ శిక్షకులు, విద్యార్థులను స్పోకెన్ ఇంగ్లీష్ కోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయనున్నారు ఆడియో వీడియో పాటలతో ఆధునిక బోధన విలువలు సృజనాత్మకత ,అనుభవాత్మక విద్యకు పెద్దపీట వేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ...ప్రపంచ ప్రఖ్యాత 'వాల్డార్ఫ్' విద్యా విధానం స్ఫూర్తితో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ పాఠశాల రూపుదిద్దుకుందని

పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఈ పాఠశాల నిర్మాణం జరిగిందని కేవలం మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకుండా, విద్యార్థులను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇక్కడి విద్యా విధానం రూపొందించారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, దేశంలోనే గర్వించదగ్గ రీతిలో ఈ పాఠశాలలో కింది సౌకర్యాలు కల్పించారు

45 కంప్యూటర్లతో కూడిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ విద్య

సుసంపన్నమైన గ్రంథాలయం, స్పోర్ట్స్ రూమ్స్, యోగా సెంటర్, స్మార్ట్ లెర్నింగ్ టూల్స్‌అవసరమైతే సీబీఎస్‌ఈ సిలబస్ ప్రవేశపెట్టే యోచన ఉందని తెలిపారువాల్డార్ఫ్ విద్యా విధానం ఆధారంగా, పిల్లల ఆలోచనా శక్తి, సృజనాత్మకత, శారీరక మానసిక వికాసానికి ప్రాధాన్యతనిస్తూ అనుభవాత్మక విద్యను అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ,జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, విద్యాధికారి బొల్లారం బిక్షపతి, గ్రంథాలయ చైర్మన్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కూడా మాజీ చైర్మన్ మృతికి సంతాపం

**-గట్టు ప్రసాద్ బాబు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన**

**-కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**



**వర్ధన్నపేట, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కూడా చైర్మన్ కీ.శే. గట్టు ప్రసాద్ బాబు అనారోగ్యం తో మృతి చెందాడు. విషయం తెలుసుకకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం వారి నివాసానికి వెళ్లి మాజీ కూడా చైర్మన్ గట్టు ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ గట్టు ప్రసాద్ బాబు నిబద్ధత కలిగిన వ్యక్తి, ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రాజకీయంగా వారి ఎదుగుదలకు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కి చేసిన ఎనలేని సేవలు గుర్తు చేసుకుంటూ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పుల్లూరి అశోక్,రజనీకాంత్,ముంజ వెంకటరాజం గౌడ్, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, రాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మధ్వనవమి వేడుకలు



**షాద్‌నగర్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం మధ్వనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అభిషేకం, ఆకు పూజ, మహా మంగళహారతి నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం జరగగా, అనంతరం స్వామివారికి పల్లకి సేవతో ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు మధ్వాచార్యుల అవతార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల ఆటపాటలు, భజనలతో దేవాలయం శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. నారాయణపేట కొల్లూరుకు చెందిన కర్ణాటక సంగీత భజన మండలి సభ్యుల గీతాలాపనలతో ద్వైత సిద్ధాంతకర్తను స్మరించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి బ్రాహ్మణులు, భక్తులకు ప్రసాదం అందించారు. ఈ వేడుకలో యంసాని నర్సింలు, వీర్లపల్లి కృష్ణయ్య, ప్రవీణ్ యాదవ్, యాదగిరి, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, గోరియా నాయక్, లింగమయ్యతో పాటు భజన మండలి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రీప్రైమరీ తరగతి గదిని ప్రారంభించి ఎంఈవో.

**ఎలిగేడు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట అనుబంధగ్రామమైన మల్లయ్యపల్లి ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన ప్రీప్రైమరీ స్కూల్కు సంబంధించిన తరగతి గదిని గ్రామ సర్పంచ్ రామిడి శైలజ-వెంకట్రామిరెడ్డి, ఎంఈవో నరేంద్రచారిలు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించడం ఆనందదాయకమని,



గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గతంలో మూతపడిన పాఠశాలను 2023-24లో పాఠశాల పున:ప్రారంభానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఈసందర్భంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీ చైర్మెన్ జల్లి ఎల్లమ్మ, ఉపసర్పంచ్ మారం రాయమల్లు, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి శిరీష, హెచ్ఎం, ఉపాధ్యాయులు, ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయాలు, అంగన్వాడీ టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు సర్వం సిద్ధం

**నేటి నుండి నాలుగు రోజులు పాటు జాతర.**





చలువ పందిర్లు

**ఎలిగేడు, జనవరి 27:(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

లాలపల్లె ఎలిగేడు గ్రామ శివారు ప్రాంతంలోని పెళ్లి పోరు గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లను పూర్తి చేసింది. గత 50 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మౌలిక వసతుల కల్పనకు ఈసారి పెద్దపీట వేశారు. సమ్మక్క సారలమ్మ గద్దెల చుట్టూ కాంక్రీట్ ఫ్లోరింగ్ వేయడం భక్తులకు ఇబ్బందులు కరగకుండా మరుగుదొడ్ల నిర్మాణం, చలువ పందిళ్లు, తాత్కాలిక దుకాణ సముదాయాలు ఏర్పాట్లు చేసినట్లు జాతర నిర్వాహకులు తెలిపారు.



దుకాణ సముదాయాలు

## సమ్మక్క సారలమ్మ జాతరకు సెలవు ప్రకటించాలి

**టి ఆర్ టి యు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ.**



**ఎలిగేడు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి చెందిన సమ్మక్క సారలమ్మ జాతరకు సెలవు ప్రకటించాలని పి. ఆర్. టీ. యూ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జడల సత్యనారాయణ డిమాండ్ చేశారు. దేశ నలుమూలల నుండి జాతరకు విచ్చేస్తున్నందున, ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు, రెండు రోజులు సెలవులు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించకపోవడంతో, స్థానిక సెలవులను ప్రకటించి, సెలవులు తీసుకోవడం విడ్డురంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించకపోవడం శోచనీయమని, ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సమ్మక్క సారలమ్మ జాతరకు, రెండు రోజులు ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో, పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మిట్టపల్లి యుగంధర్ సముద్రాల చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి రవీందర్రావు, జిల్లా కార్యదర్శి శ్రీధర్, మండల అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రసాద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాడి,కొత్త డెమో ఫిలిమ్ పోస్టర్ రిలీజ్



**డోన్ రూరల్ జనవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆమ్మాడి, అనే కొత్త డెమో ఫిలిమ్ పోస్టర్ ను డోన్ డిఎస్పి,శ్రీనివాస్ చేతుల మీదుగా జనవరి 26 సోమవారం రిలీజ్ చేశారు,ఈ సినిమాను పంచముఖ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఇటీవల కాలంలో మహిళలు, బాలికలపై జరిగే గృహ హింస, అత్యాచారాలు మరియు ఇతర లైంగిక దాడుల పట్ల అవగాహన పెంచడమే,ఈ అమ్మాడి , అనే మూవీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ , దుర్గ డైరెక్టర్ & రైటర్ , చందుశేఖర్ అసిస్టెంట్ డైరెక్టర్ ,రామ్ జీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ అండ్ ఫోటోగ్రఫీ అశోక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి పౌరస్మృతితో సమతా భారత్

స్వాతంత్రం వచ్చిన తొలిరోజుల నుండి నేటి వరకు ఉమ్మడి పౌరస్మృతి పై చర్చలు వాదనలు కొనసాగుతున్నాయి. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్ల దేశంలోని సంస్థానాలు విలీనమై భారతదేశం ఒకదేశంగా అవతరించినప్పటికీ దేశంలో ఉన్న విభిన్న మతాల మధ్య చట్టాలు ఒకే రకంగా లేవు.

**ఉమ్మడి పౌర స్మృతిబి దంద్వ విధానాలు**

ఉమ్మడి పౌరస్మృతిపై రాజకీయపార్టీలు మత ఛాందసవాదులు గొంతు చించుకోవడం అలవాటైంది. ప్రజలందరిది రక్తం ఒకటే అంటున్న కమ్యూనిస్టులు సైతం దంధ్వ విధానాన్ని అవలంబిస్తున్నారు. సమాజంలోని దురాచారాలను నిర్మూలించడంలో భాగంగా ఉమ్మడి పౌరస్మృతిని జాతీయ అవసరంగా భారత్ ప్రభుత్వం గుర్తించింది .ప్రపంచంలో చోటు చేసుకుంటున్న ఆధునికసాంకేతిక సమాచార రంగాల్లో వస్తున్న మార్పుల్లో భాగంగా ఆధునికత వైపు సమాజం పయనించడానికి అడ్డంకిగా ఉన్నచట్టాలను సంస్కరించ వలసిన అవసరం ఉంది .సమాజానికి దురాచారంగా పరిణమించిన సతీసహగమనం బాల్య వివాహాల రద్దు చట్టాలను అమలు చేయడం జరిగింది.ప్రపంచ వ్యాప్తంగా సామాజికంగా గుణాత్మక మార్పులుచోటుచేసుకుంటున్నాయిఅందుకు అనుకూలంగా చట్టంలో మార్పులు సంస్కరణలను స్వాగతించాలి

**ఉమ్మడి పౌరస్మృతి?**

ఉమ్మడి పౌరస్మృతి అంటే దేశమంతటికి పౌరులందరికీ ఒకేచట్టం..అమలు చేయడం ఉమ్మడి పౌరస్మృతి లోప్రజలను మతాలపరంగా చూడకుండా స్త్రీ పిల్లల హక్కుల గురించి ఆలోచించడం.ఏ మతాన్ని డామినేట్ చేయడం కాదు.ముస్లిం సమాజంలో స్త్రీలకు పిల్లలకు సమాన హక్కులు కల్పించవలసిన అవసరం ఉంది.

మతం ముసుగులో మహిళా హక్కులకు భంగం వాటిల్లుతుంది. వాటిని అరికట్టడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం.ఇస్లాం క్రిస్టియన్ జుడాయిజం దేశంలోకి **వచ్చినప్పుడువ్యతిరేకించలేదు.**

దేశంలో అన్ని మతాలు సహజీవనంచేసే సంస్కృతి నెలకొంది.విభిన్నమతాలకు సాంప్రదాయాలక అతీతంగా భారత భూభాగంలోఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయడం.

**భారత దేశం విభిన్నత్వం**

భారతదేశం విభిన్నతకు విభిన్న సంస్కృతులకు నిలయం.పలు రాష్ట్రాలలో ప్రాంతాలలో వివిధ మతాలలో వివాహాలు విడాకులు పిల్లల దత్తత జీవన భృతికి సంబంధించిన చట్టాలు ఒకేవిధంగా లేవు.మతాన్నిబట్టిఆచారాలప్రకారం వేరువేరుగా ఉన్నాయి

మతాలు వేరుబి చట్టాలు వేరు

దేశంలో అనేక మతాలు ఉన్నాయి. అనేక చట్టాలు ఉన్నాయి. హిందువు వివాహ చట్టం హింధూవారసత్వ చట్టం క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్ ఇండియన్ డైవర్స్ యాక్ట్ ఫార్సీ మ్యారేజ్ అండ్ డైవర్స్ యాక్ట్ అమల్లో ఉన్నాయి .ముస్లిం పర్సనల్ చట్టాలను క్రోడీకరించలేదు. మత గ్రంథాలే వారికి ఆధారం. క్రిమినల్ సివిల్ చట్టాలు వేర్వేరుగా ఉన్నాయి.

**అందరికి ఒకే చట్టం**

దేశంలో నివసించే ప్రజలు స్త్రీపురుష లింగ భేదం లేకుండా పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపజేయడం ఉమ్మడి పౌరస్మృతి ఉద్దేశం.

దేశానికిస్వాతంత్రంవచ్చినప్పటినుండి నేటి వరకు ఉమ్మడి పౌరస్మృతి యొక్క డిమాండ్ కొనసాగుతూనే ఉంది. రాజ్యాంగంలో 44 ఆర్టికల్ ప్రకారం ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్నట్లు దేశ ప్రజలందరికి ఎలాంటి వివక్ష లేకుండా ఒకే చట్టం వర్తించాలి. దేశంలో హిందూ వివాహచట్టంముస్లింవివాహచట్టంషరియాలాంటి ముస్లించట్టాలుఅమల్లోఉన్నాయి.దేశ ప్రజలందరికీ ఒ క చట్టంఉండాలిఅన్నవాదననిముస్లింలువ్యతిరేకిస్తున్నారు.



దేశాలు ఉమ్మడి చట్టాలు

అనేకదేశాల్లోఉమ్మడిచట్టాలుఅమల్లో ఉన్నాయి. ఫ్రాన్స్ జర్మనీ చైనా యుకె దేశాల్లో మతాలప్రాతిపదికన చట్టాలు లేవు.ఈజిప్ట్ మొరాకోటర్కీ ముస్లిందేశాలలోఅల్పసంఖ్యాకులకు వేరే చట్టాలు లేవు.

**త్రీపుల్ తలాక్ రద్దు**

కేంద్ర ప్రభుత్వం 2019లో ట్రిపుల్ తలాక్ ను నేరంగా పరిగణిస్తూ చట్టంచేసింది .వేరువేరుచట్టాలు ఉండడం వల్ల రాజ్యాంగం ముందు అందరూ సమానులే అన్న స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని అనేక తీర్పులో సుప్రీంకోర్టు ఉమ్మడి పౌరస్మృతిప్రాధాన్యతనుపేర్కొంది .

**దేశ ప్రధానమంత్రి బిఉమ్మడి పౌరస్మృతి**

ఇటీవల కాలంలో భారత దేశ లా కమిషన్ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీఉమ్మడిపౌరస్మృతిఅవసరం గురించి నొక్కి వ్యాఖ్యానించడం గమనార్హం.

**ఉమ్మడి పౌరస్మృతి బి చరిత్ర**

ఉమ్మడి పౌరస్మృతి పట్ల రాజ్యాంగ సభలో దీర్ఘ స్థాయి చర్చలు జరిగాయి. ఇప్పటికీ మేధావులు న్యాయ కోవిదులు సామాజిక వేత్తలు పలుసందర్భాలలో ఉమ్మడి పౌరస్మృతీమీదచర్చలుజరుపుతున్నారు.పలుసందర్భాలలో సుప్రీమ్ కోర్ట్ ఉమ్మడిపౌరస్మృతి ఆవశ్యత గురించివ్యాఖ్యానించింది.

సాంఘిక న్యాయం ఉమ్మడి పౌరస్మృతి ఉమ్మడి పౌరస్మృతి అమలు వల్లసామాజిక సమత సాంఘికన్యాయంస్త్రీపురుషసమానత్వ సాధన సాంఘిక దురాచారాల నిర్మూలన అభ్యుదయ సమాజ నిర్మాణం సామాజికంగా గుణాత్మక మార్పుల కొరకు పౌర స్మృతి అవసరాన్ని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతిపాదించారు.

**రాజ్యాంగ సభ-ఉమ్మడి పౌర స్మృతి**

రాజ్యాంగ నిర్మాణ సభలో ఉమ్మడి పౌరస్మృతి మీద సుదీర్ఘ చర్చలు జరిగాయి. అంబేద్కర్ కె ఎం మున్షి అల్లాడి కృష్ణస్వామి ఉమ్మడి పౌరస్మృతిని సమర్థించారు.

మతాలు ఏకీకృత చట్టం పరిధిలోకి వస్తాయి

రాజ్యాంగ సూత్రాలకుఅనుగుణంగా సుప్రీమ్ కోర్ట్ తీర్పులను ప్రతిబింబించే విధంగా దేశం లోని ప్రజలను విభిన్న మతాలను ఏకీకృత చట్టపరిధిలోకి తీసుకు వచ్చే ప్రయత్నమే **ఉమ్మడి పౌరస్మృతి** .

భారతగణతంత్రదేశంలోదేశమంతటకివర్తించేఒకే రాజ్యాంగం ఒకే ప్రధాన మంత్రి ఒకే రాష్ట్ర పతాకం ( జాతీయ పతాకం) ఉన్నట్లుగా వివిధ మతాలకు ప్రాంతాలతో సంభధం లేని ఉమ్మడి పౌరస్మృతిఉండాలనిమనరాజ్యాంగం నాల్గవ భాగం ఆదేశిక సూత్రాల్లో44వఅధికరణంలో పేర్కొన్నారు.

**ఒకే దేశం ఓకేప్రజ ఒకే చట్టం**

భారత దేశంలోనీ అన్ని ప్రాంతాల పౌరులందరికీ వర్తించే ఏకరూప పౌరస్మృతిఅవసరాన్నిపేర్కొన్నారు.

ఒకేదేశం ఒకే ప్రజ ఒకే చట్టం అనేలక్ష్యం తో విభిన్న మతాలు విభిన్న సంస్కృతులు విభిన్న ఆచారాలు నెలకొన్న సమాజంలో పౌరులందరికీ రాజ్యాంగం ఎలాంటి వివక్ష లేకుండా ప్రాథమిక హక్కులు స్వేచ్ఛలను ప్రసాదించింది. దేశం లోని వివిధ వర్గాలకు పౌరులకు వేరు వేరు చట్టాలు వుండకూడదని దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆక్షేపణ చేస్తూ దేశ ప్రజలందరికీ వర్తించే ఉమ్మడి పౌరస్మృతి అవసరాన్ని వివిధ వేదికల మీద ప్రస్తావించడం గమనార్హం.

**ఉమ్మడి పౌరస్మృతి అమలు బిఎదురౌతున్న సవాళ్లు**

ఉమ్మడిపౌరస్మృతిచట్టరూపంలో తేవడానికి అనేక చిక్కులు ఎదురవుతున్నాయి. కొన్ని మత సమూహాల నుండి వ్యతిరేకత దేశ సమైక్యత సమగ్రత ఏకాత్మత సమన్యాయం లింగ సమానత్వం కుటుంబ వ్యవస్థ స్థిరత్వం కోరే వారిలో కాలయాపన చేయకుండా చట్టం చేయాలన్న వాదనలుచర్చలు జోరందుకున్నాయి.ఉమ్మడి పౌర స్మృతి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ సభలో ఉమ్మడి పౌర స్మృతి మీద చర్చ జరిగినప్పుడు బాబా సాహెబ్ అంబేద్కర్ మాట్లాడుతూ మనిషి జీవితం ప్రతి అంశాన్ని ఆక్రమించే విధంగా మతానికి విస్తృత అధికారం దాఖలు పరిచారు. మతం స్థానంలో శాసనాధికారం వుండాలి.

ఉమ్మడి పౌరస్మృతి అంబేద్కర్

భారత రాజ్యాంగశీ ద్వారా సంక్రమించిన స్వేచ్ఛ ప్రాథమిక హక్కుల కు వ్యతిరేకంగా అసమానతలు వివక్ష ల నుండి విముక్తి కలిగించడానికి సామాజిక వ్యవస్థను సంస్కరించడానికి స్వేచ్ఛ అని స్పష్టం చేశాడు.

**ఉమ్మడి పౌరస్మృతి అమలు వల్ల కలిగే ప్రయోజనాలు.**

ఉమ్మడి పౌరస్మృతి అమలు వల్ల దేశంలోని వివిధ మతాలలో ఉన్న చట్టాలలోని లోపాలను తొలిగించి జాతిసమైక్యత సమగ్రతకు దోహధంచేస్తుంది.దేశంలోని క్రిమినల్ సివిల్ చట్టాలు అందరికీవర్తిస్తాయి.దేశ ప్రజలందరికీ ఒకేచట్టం వర్తిస్తుంది.

హిందూ ముస్లిం క్రిస్టియన్ జైన్ సిక్కు మొన్నగు మతాల్లో ఉన్న వ్యక్తిగతచట్టాలనుఅనుమతించరు.

బహుభార్యత్వం రద్దు అవుతుంది.

**ప్రజల్లోజాతీయభావంపెరుగుతుంది**

కులం మతం వర్గం స్త్రీ పురుషలింగ భేదాలకుఅతీతంగాదేశంలోనిపౌరులందరికీ సమాన హోదా వస్తుంది. ఆడ మగ సమానమే. లింగ సమానత్వం సాధ్యమవుతుంది.


ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ లక్ష్యం ఉమ్మడి పౌరస్మృతి అమలు ద్వారా నెరవేరుతాయి భారత ప్రజాస్వామ్య దేశం కాబట్టి అందరికీ సమాన హక్కులు ఉంటాయి.

వివిధ మతాల వ్యక్తిగత చట్టాలు రద్దు అవుతాయి.

**సమ(సమాన)భావన బిఉమ్మడి పౌరస్మృతి**

ప్రజలంతా ఒకటే ప్రజలందరికి ఒకేచట్టం అన్న సమ(సమాన) భావన ఉమ్మడి పౌరస్మృతి ద్వారా సాధ్యమౌతుంది.ఉమ్మడి పౌరస్మృతిఅమలుతో దేశఐక్యత సామాజిక అభివృద్ధి గుణాత్మకమార్పులతో దేశం ప్రగతిపథంలోపయనిస్తుందని ఆశిద్దాం.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ కరస్పాండెంట్
జస్టిస్ కుమారయ్య లా కాలేజీ
కరీంనగర్
9440245771



## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం.

**ముప్పిరితోటలో గర్భిణీలకు శ్రీమంతం చేస్తున్న సర్పంచ్.**

**ఎలిగేడు, జనవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగయగా ఉంటారని సర్పంచ్ రామిడి శైలజ-వెంకట్రాంరెడ్డి అన్నారు. ఎలిగేడు మండలం ముప్పిరితోట అను బంధగ్రామమైన మల్లయ్యపల్లి అంగన్వాడి కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనన, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రాయమల్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష ,అంగన్వాడి టీచర్లు పద్మ. పుష్పలత. ఆయాలు. వార్డుసభ్యులు చిన్నారులు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.






# రణబాలి'గా విజయ్ దేవరకొండ..

## ఆసక్తికరంగా టైటిల్ గ్లింప్స్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయ్ దేవరకొండ అభిమానులకు చిత్ర యూనిట్ అదిరిపోయే సర్ప్రైజ్‌ను ఇచ్చింది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న తాజా క్రేజీ ప్రాజెక్టుకు 'రణబాలి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసింది చిత్రబృందం. 1854 నుంచి 1878 మధ్యకాలంలో బ్రిటిష్ ఇండియా నేపథ్యంలో ఒక పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. అప్పట్లో బ్రిటిష్ వారు సృష్టించిన కరువు పరిస్థితులు, వారి అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక వీరయోధుడి కథను ఈ చిత్రంలో చూపించబోతున్నారు. విడుదలైన గ్లింప్స్‌లో విజయ్ దేవరకొండ ఒక రఫ్ అండ్ పవర్‌ఫుల్ వారియర్ లుక్‌లో కనిపిస్తుండగా, బ్రిటిష్ వారు అతడిని ఒక అనాగరికుడిగా పిలిచేవారని, కానీ మన చరిత్రలో అతడొక గొప్ప వీరుడని గ్లింప్స్ ద్వారా స్పష్టం చేశారు. 'టాక్సీవాలా' వంటి విజయం తర్వాత విజయ్ రాహుల్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది కావడం విశేషం.ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' అనే పాత్రలో నటిస్తోంది. వీరిద్దరి కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, హాలీవుడ్ చిత్రం 'ది మమ్మీ' ఫేమ్ ఆర్నాల్డ్ వోస్లూ ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టీ-సిరీస్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి అజయ్ అతుల్ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ భారీ చిత్రాన్ని సెప్టెంబర్ 11, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.






## అనసూయ ఒప్పుకుంటే గుడి కడతా..!

### పర్మిషన్ ఇవ్వమంటున్న వీరాభిమాని

అనసూయ.. ఈ ముద్దుగుమ్మ గురించి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టి ఇప్పుడు సినిమాల్లో రాణిస్తుంది అనసూయ. జబర్దస్త్ లో తన అందంతో, డాన్స్ లతో, చలాకీ మాటలతో ప్రేక్షకులను కవ్వించింది అనసూయ ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఇక ఇప్పుడు సినిమాల్లో నటిస్తూ అలరిస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన రంగస్థలం సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకుంది. దాంతో అనసూయకు అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో అనసూయ కీలక పాత్రల్లో కనిపించి మెప్పించింది. ఇప్పుడు టీవీ షోలతో పాటు సినిమాల్లోనూ నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. పెళ్ళై ఇద్దరు పిల్లల తల్లి అయినప్పటికీ అందంలో కుర్రహీరోయిన్స్ తో పోటీపడుతోంది ఈ ముద్దుగుమ్మ. సినిమాలు, టీవీ షోలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది అనసూయ. రెగ్యులర్ గా తన సినిమా అప్డేట్స్ తో పాటు పర్సనల్ లైఫ్ విశేషాలను, ఫోటోలను కూడా పంచుకుంటుంది. ఇక అనసూయకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో మంది అనసూయను అభిమానిస్తుంటారు.. కాగా అనసూయకు వీరాభిమాని అయిన ఓ పూజారి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

## గోల్డెన్ ఛాన్స్ కొట్టేసిన సాయి పల్లవి..

సాయి పల్లవి.. కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ ఈ ముద్దుగుమ్మ. చేసింది కొన్ని సినిమాలే అయినా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన ఫిదా సినిమాతో ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ చిన్నది. తొలి సినిమాతోనే తన నటనతో ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాల్లో నటించి మంచి విజయాలను అందుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తోన్న సాయి పల్లవి ఇప్పుడు హిందీలోనూ సినిమాలు చేస్తోంది. రామాయణం సినిమాలో సీతగా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. సాయి పల్లవి చాలా సింపుల్ గా ఉంటుంది. ఎలాంటి లగ్జరీ ఫెసిలిటీలను సాయి పల్లవి కోరుకోదు. అందుకే దర్శక నిర్మాతలు ఎక్కువగా సాయి పల్లవిని హీరోయిన్ గా తీసుకుంటారు.ప్రస్తుతం సాయి పల్లవి స్లో అండ్ స్టడీగా సినిమాలు చేస్తుంది. తమిళ్ లో అమరన్, తెలుగులో తండేల్ సినిమాలతో హిట్స్ అందుకున్న సాయి పల్లవి ఇప్పుడు బాలీవుడ్ పై ఎక్కువ ఫోకస్ చేస్తుంది. ఇప్పటికే హిందీలో రామాయణం సినిమాలో సీతగా నటిస్తుంది సాయి పల్లవి. అలాగే ఇటీవలే మరో బాలీవుడ్ మూవీ ఏక్ ధిన్ అనే సినిమాను అనౌన్స్ చేసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు సాయి పల్లవికి మరో గోల్డెన్ ఛాన్స్ వచ్చిందని తెలుస్తుంది. ఏకంగా సూపర్ స్టార్ సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది.



## నవీన్ చంద్ర 'హనీ' నుంచి మనసుని హత్తుకునే 'జో జో లాలి' సాంగ్ విడుదల!

నవీన్ చంద్ర కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ 'హనీ' సినిమా నుంచి తాజాగా 'జో జో లాలి' అనే పాట విడుదలైంది. అజయ్ అరసాడ సంగీతం అందించిన ఈ పాట ఎంతో హృద్యంగా, భావోద్వేగభరితంగా సాగుతూ శ్రోతలను ఆకట్టుకుంటోంది. 'పలాస 1978', 'శ్రీదేవి సోడా సెంటర్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మనుషుల మనస్తత్వాలు మరియు మూఢనమ్మకాల నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో దివ్య పిళ్లై, దివి వద్త్యా, రాజా రవీంద్ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు విశేష స్పందన లభించగా, ఈ మెలోడీ సాంగ్ సినిమాపై మరిన్ని అంచనాలను పెంచింది. నూవాూ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 6, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

